మెదక్ రూరల్ : సంగాయిగూడ తండా లో
ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజన మహిళలు, నేతలు

నిజాంపేట : జయంతి వేడుకల కోసం ర్యాలీగా వెళ్తున్న గిరిజనులు

మెదక్ మున్సిపాలిటీ : గిరిజన మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో
సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థినులు

నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

సేవాలాల్ కృషి ఎనలేనిది

ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, ఫిబ్రవరి15 : సంత్ సేవాలాల్ గిరిజనుల అభివృద్ధికి వారి చైతన్యానికి ఎనలేని కృషి చేశారని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి వెల్లడించారు. శనివారం నర్సాపూర్-హైదరాబాద్ ప్రధాన రోడ్డులోని సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ఆయన జయంతిని గిరిజనులు ఘనంగా జరుపుకొన్నారు. వాహనంపై సేవాలాల్ చిత్రపటాన్ని పూలతో అందంగా అలంకరించి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ గిరిజనులందరూ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలని కోరారు. సమాజ హితం కోసం సేవాలాల్ అహింసా మార్గంలో నడిచాడని గుర్తుచేశారు. ఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు భిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు జీవన్‌రెడ్డి, సేనాధిపతి, బంజారా నాయకులు పాల్గొన్నారు.

రామాయంపేట : గిరిజన తండాలో బోనాల ఊరేగింపు

చిలిపిచెడ్‌లో సేవాలాల్ జయంతి పురస్కరించుకొని
భోగ్ బండర్ నిర్వహిస్తున్న గిరిజన నాయకులు

వెల్దుర్తిలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి
పూజలు చేస్తున్న నాయకులు

శివ్వంపేటలో గిరిజనులతో కలసి నృత్యాలు చేస్తున్న
మాజీ ఎంపీపీ హరికృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్

డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

నిజాంపేట, ఫిబ్రవరి15 : నిజాంపేట తహసీల్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా రమ్యశ్రీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. రమ్యశ్రీ గతంలో సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు తహసీల్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి ఉద్యోగోన్నతిపై నిజాంపేట తహసీల్ కార్యాలయానికి బదిలీపై వచ్చారు. భూసంబంధ సమస్యల పరిష్కారికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

దంత వ్యాధులపై అవగాహన

నర్సాపూర్, ఫిబ్రవరి 15 : నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింతకుంట సమీపంలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్‌సీసీ ఆధ్వర్యంలో ఎమ్ఎన్ఆర్ డెంటల్ క్లీనిక్, హైదరాబాద్ వారి సౌజన్యంతో దంత వ్యాధులపై అవగాహన, ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దంత వైద్యురాలు డాక్టర్ లావణ్య మాట్లాడుతూ దంతాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రతి రోజు ఉదయం, రాత్రి పూట తప్పనిసరిగా బ్రష్ చేసుకోవాలని సూచించారు. జిగురు పదార్థాలను బుజించినప్పుడు తప్పనిసరిగా నోటిని పుక్కిలించి పరిశుభ్రం చేసుకోవాలని లేనిచో అవి ఇతర దంత సమస్యలకు కారణం అవుతాయని తెలిపారు. దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే అవి కంటిచూపునకు, చెవి వినికిడికి ప్రమాదం కలిగించే అవకాశం ఉందని అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదెప్ప, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి.సురేశ్ కుమార్, శ్రీనివాస్ అధ్యాపకులు రుక్మిణి, హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

బోరు మోటర్లు కేబుల్ వైర్లు చోరీ

చేగుంట, ఫిబ్రవరి 15 : చేగుంట మండలంలోని రెడ్డిపల్లి, పోలంపల్లి, వల్లూర్ గ్రామాల్లో దొంగలు రెచ్చిపోతున్నారు. పొలాల బోరు బావుల నుంచి 25 రోజుల నుంచి సుమారు 30 మంది రైతుల బోరు మోటర్ల కేబుల్ వైర్లు, స్టార్టర్స్ డబ్బాలు దొంగతనానికి గురైనట్లు పలువురు రైతులు తెలిపారు.

పుస్తె మట్టెలు అందజేత

శివ్వంపేట, ఫిబ్రవరి 15 : శివ్వంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన పెద్దగొల్ల శివులు, భాగ్యమ్మ కూతురు మహేశ్వరి వివాహానికి మాజీ జడ్పీటీసీ పబ్బుమహేశ్‌గుప్తా సొంత ఖర్చులతో పుస్తె మట్టెలు అందజేశారు. పుస్తెమట్టెలు అందజేసినందుకు మహేశ్వరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, తలారి శివులు, మాజీ ఉప సర్పంచ్ కమ్మరి వెంకటేశ్, డీలర్ శేఖర్, భూమయ్య, రాజు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

వివాహానికి బియ్యం అందజేత

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి15 : పేద వివాహానికి గ్రామస్తుడు చేయూతనందించారు. శనివారం మండల పరిధిలోని ఎస్. కొండాపూర్ గ్రామానికి చెంది బ్యాగరీ యశోద కూతురు లావణ్య వివాహానికి గ్రామానికి చెందిన శంకర్‌గౌడ్ క్వింటాలు బియ్యాన్ని అందజేశారు.

పొలంలో పడి వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 15 : ప్రమాదవశాత్తు పొలంలో పడి ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అంబాజిపేటలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని చందాపూర్ గ్రామానికి చెందిన తుడుము రాజు(35) అంబాజిపేట గ్రామ శివారులోని మెదక్ చేగుంట ప్రధాన రహదారి పక్కన గల పొలంలో ప్రమాదవశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు చిన్నశంకరంపేట ఎస్సై నారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 15 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయడం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మెదక్ పట్టణ మైనార్టీ నాయకుడు ఫజీల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సర్వేల పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. అర్హులైన పేదలందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇస్తామన్న హామీ సైతం ఇప్పటికి నెరవేరలేదన్నారు.

సీఆర్పీలకు ఉపాధ్యాయ సంఘాల నివాళి

చేగుంట గాంధీ చౌరస్తా వద్ద సీఆర్పీలకు నివాళులర్పిస్తున్న
ఉపాధ్యాయ సంఘాల నాయకులు

చేగుంట, ఫిబ్రవరి 15: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్పీల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని తపస్ రాష్ట్ర ప్రధాన కాతర్యదర్శి నవాత్ సురేశ్ డిమాండ్ చేశారు. మక్కరాజిపేట కాంప్లెక్స్‌లో సీఆర్పీలుగా పనిచేస్తున్న రమేశ్, శ్రీనివాస్ విధి నిర్వహణలో భాగంగా మక్కరాజిపేట నుంచి చేగుంట వస్తున్న సమయంలో మృతి చెందిన వారికి మండలకేంద్రమైన చేగుంటలోని ఎంఆర్సీ కార్యాలయం, గాంధీ చౌరస్తా వద్ద శనివారం పలు ఉపాధ్యాయ సంఘాలు నివాళులర్పించారు. ఈ సందర్భం గా సురేశ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఎన్నో సేవలు చేసి మృతి చెందిన సీఆర్పీల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షలు చెల్లించి ఆకుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చల్లా లక్ష్మణ్, పరమేశ్వర్‌రెడ్డి, నాగరాజు, రామకృష్ణ, జి.నాగరాజు, యాదగిరి, సిద్ధి రాము లు, అమరేశ్వరి, విజయలత, బక్కప్ప, పులిరమేశ్, బాలగౌడ్, కవిత తదితరులు ఉన్నారు.

ఎంఆర్సీ కార్యాలయం వద్ద నివాళ్లు అర్పిస్తున్న
ఉపాధ్యాయ సంఘాల నాయకులు

యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాలి

కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్

మెదక్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ) : రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నార్కోటిక్ కో-ఆర్డినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొని పలు అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నెల వారి పేరెంట్స్, టీచర్ మీటింగ్‌లో డ్రగ్స్ నిర్మూలన గురించి చర్చించాలని సూచించారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, డ్రగ్ ఆనవాళ్లు ఉన్నట్లైతే అధికారులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలైతే డి-అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సెలింగ్ ఇప్పించనున్నట్లు తెలిపారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసినా, అంతరపంటగా వేసినా సంబంధిత రైతుల భూమిని జప్తు చేస్తారని తెలిపారు. అనంతరం ఎస్పీ ఉదయ్ కు మార్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట పర్యవేక్షణ నిరంతర తనిఖీల ద్వారా పనిచేస్తుందని చెప్పారు జిల్లాలో డ్రగ్ సంబంధిత సమాచారం ఉన్నట్లైతే జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657 888కు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు సూచించారు. డీఆర్‌వో భుజంగరావు, యాం టీ డ్రగ్ డీఎస్పీ పుష్పన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డీడబ్ల్యూవో హైమావతి, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్, విద్యా శాఖ నుంచి హరీశ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్ పక్కన ఎస్పీ ఉదయ్‌కుమార్

నేటి నుంచి కుల గణన సర్వే

మెదక్, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ) : ఈ నెల 16 నుంచి 28 వరకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేలో పాల్గొనాలని వాళ్లకు మరో అవకాశం టోల్ ఫ్రీ, ప్రజాపాలన సేవా కేంద్రాలు, ఆన్‌లైన్ ఫామ్ డౌన్‌లోడ్ చేసి సమర్పించడం ద్వారా పాల్గొనవచ్చునని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం కలెక్టర్ చాంబర్ నుంచి జిల్లాలోని ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్‌తో గూగుల్ మీట్ ఏర్పాటు చేశారు. రేపటి నుంచి ఈ నెల 28 వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాలు తెరిచి ఉంటాయని తెలిపారు. సర్వేలో పాల్గొనని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పార్టీ మారకపోతే అవినీతి ఆరోపణలా?

- ఒత్తిడులకు తలొగ్గేది లేదు.. పార్టీ మారేది లేదు
- పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న
పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్‌రెడ్డి

టేక్మాల్, ఫిబ్రవరి 15 : అయితే పార్టీ మారు.. లేదంటే చైర్మన్ పదవికి రాజీనామా చెయ్.. లేకుంటే అవినీతి ఆరోపణలు.. అధికారుల విచారణలు తప్పవు అంటూ మండల కాంగ్రెస్ నాయకులు హుకుం జారీ చేశారు. పార్టీ మారకపోవడంతో విచారణ పేరుతో అవినీతిని అంటగడుతున్నారని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ యశ్వంత్‌రెడ్డి ఆరోపించారు. సొసైటీలో చైర్మన్ అవినీతికి పాల్పడినట్లు కాంగ్రెస్ బలపర్చిన డైరెక్టర్లు, నాయకులు ఆరోపిస్తూ సొసైటీ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టారు. ఆరోపణల్లో నిజం లేకపోయినప్పటికీ రాజకీయ ఒత్తిడులకు తలొగ్గి రూ. 23,34,933 అవినీతి జరిగిందని, రికవరీ చేయాలంటూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ క్రమంలో చైర్మన్ యశ్వంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప నేతృత్వంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ బంకు నిర్మాణానికి 2019లో తీర్మానం చేశారని, 2020లో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. నిర్మాణం పూర్తైన తర్వాత అమ్మకాల కోసం పెట్రోల్‌ను తెప్పించామని, అమ్మకాలకు ప్రభుత్వం నుంచి అనుమతికి 18 నెలలు ఆలస్యం కావడంతో కొనుగోలు చేసిన పెట్రోల్ ధర ప్రారంభించే సమయానికి తగ్గిపోవడం, మిగిలిన పెట్రోల్‌ను లెక్కలోకి తీసుకోకపోవడంతో రూ. 5,14, 167 వ్యత్యాసం వచ్చిందన్నారు. గ్రామంలోని పాత గోదాముకు మరమ్మతులు చేయడం, ప్రహరీ నిర్మాణం, సీసీ వేయడం, బోరు వేయడానికి అయిన ఖర్చును కొత్తగా నిర్మించిన భవనం ఖర్చులో విచారణ అధికారులు లెక్కించడం వల్ల రూ. 11,46,325 తేలిందన్నారు. భూమి కొనుగోలుకు రూ.27 లక్షలు అరోపించిన దానిలో ఎలాంటి అవతవకలు లేవని తేలిందన్నారు. రుణాలు పొం దిన రైతుల నుంచి బ్యాంకు అధికారులు షేర్ అమౌంట్ పది శాతం వసూలు చేస్తారని, అందులో అధికంగా వసూలు చేయడం వల్ల రూ. 4,74, 441 అవినీతి జరిగినట్లు వెల్లడించిన దాంట్లో తనకు ఎలాంటి సంబంధం లేదని, ఈ విషయంలో బ్యాంకు అధికారులకే బాధ్యత ఉంటుందన్నారు. కేవలం రాజకీయ లబ్ధి, పార్టీ మారడం కోసం తనపై చేసిన ఒత్తిడులకు తలొగ్గకపోవడం వల్లనే అవినీతి ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. ఎవరు ఎన్ని ప్రలోభాలు, భయాందోళనలు చేసిన తాను పార్టీ మారే అవకాశం లేదన్నారు. రైతుల సంక్షేమం కోసమే తాను పనిచేస్తానని, ఈ విషయంలో అవసరమైతే సొసైటీ సభ్యులు, రైతుల సమక్షంలో బహిరంగ విచారణకు సిద్ధంగా ఉన్నాని తెలిపారు. నాయకులు సిద్ధయ్య, సలీం, భాస్కర్, సాయిలు, రవి, సుధాకర్, కిషన్, గోవిందచారి, మోహన్, సాయిబాబా, దుర్గయ్య, శ్రీ నివాస్, మొగులయ్య, మాణిక్యం, మల్లేశం, రమేష్, యా దయ్య తదితరులు ఉన్నారు.

సీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

కౌడిపల్లి, ఫిబ్రవరి 15 : కౌడిపల్లి సీహెచ్‌సీలో గతం కంటే సమయపాలన, ఉత్తమ సేవలలో మెరుగైందని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం కౌడిపల్లిలోని సీహెచ్‌సీని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది హాజ రు, రోగుల గదులు, మందుల నిల్వ ఉండే గదులను పరిశీలించారు. రోగులతో సేవల గురించి ఆరా తీశారు. ఏం సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని అభినందించారు. నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో జిల్లా వైద్యాధికారి, కలెక్టర్ పర్యవేక్షిస్తున్నామన్నారు. నూతన భవనం త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడుదాం..

గ్రామస్తులకు బాలలపై అవగాహన
కల్పిస్తున్న సిబ్బంది

రామాయంపేట, ఫిబ్రవరి 15 : బాలల పరిరక్షణ హక్కులపై పోరాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని బాలల హక్కుల పరిరక్షణ సమితీ సిబ్బంది మధుకర్ అన్నారు. శనివారం రామాయంపేట మండలం లక్ష్మాపూర్‌లో ఎస్సీ కమ్యూనిటీ భవనంలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించవద్దని, ఒక వేళ ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే వారిపై పోలీస్ కేసులు నమోదు చేయడమే గాకుండా ప్రజా క్షేత్రంలో నిలదీయాలన్నారు. బాలికలకు చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ ట్రాఫికరింగ్‌తో బాటు చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే ఫోక్సో చట్టంతో కేసు నమోదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది కవిత, నాగమణి, అంగన్‌వాడీ టీచ ర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

'పది' విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న
రాంపూర్ పాఠశాల ఇన్‌చార్జి ఈశ్వరయ్య

నిజాంపేట, ఫిబ్రవరి15 : వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళా పదోతరగతి విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని రాంపూర్ పాఠశాల ఇన్‌చార్జి హెచ్.ఎం ఈశ్వరయ్య అన్నారు. శనివారం రాంపూర్‌లో ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్జెక్ట్‌ల వారిగా చదువుతూ ఏదైనా సందేహం వస్తే సంబంధిత ఉపాధ్యాయులను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష సమయం వేళా విద్యార్థులకు పోషక విలువలు గల ఆహారం అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సిబ్బంది అర్జున్, సుకన్య, నరేశ్, చంద్రకాంత్, షాదుల్ విద్యార్థుల తల్లిడండ్రులు ఉన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఓటరు జాబితా విడుదల

ఓటరు జాబితాను విడుదల చేస్తున్న
ఎంపీడీవో ఆనంద్, సిబ్బంది

చిలిపిచెడ్, ఫిబ్రవరి 15 : స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని చిలిపిచెడ్ మండల ఎంపీడీవో ఆనంద్ సూచించారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఎంపీడీవో జడ్పీటీసీ,ఎంపీటీసీ ఓటరు జాబితాను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 19 గ్రామ పంచాయతీల పరిధిలో ఆరు ఎంపీటీసీ, ఒక్కటి జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయన్నారు. అన్ని గ్రామ పంచాయతీలో పోలింగ్ బూత్‌లు ఉన్నాయన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేటి నుంచి 26వ తేదీ వరకు బీసీ కులగణన రీసర్వే

మండలంలోని గతంలో అధికారులు ఇంటింటా నిర్వహించిన బీసీ కులగణన సర్వేలో నమోదు చేయానివారు ఉంటే వెంటనే ఎంపీడీవో కార్యాలయంలో నేటి నుంచి ఈ నెల 26 తేదీ వరకు బీసీ కులగణన సర్వేలో నమోదు చేసుకోవాలని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. శనివారం ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అదేశాల మేరకు మళ్లీ బీసీ కులగణన రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. గతంలో సర్వేలో బీసీలు పాల్గొనని వారు ఉంటే వెంటనే ఎంపీడీవో కార్యాలయంలో బీసీ కులగణన సర్వేలో పాల్గొని నమోదు చేసుకోవాలని సూచించారు. మండలంలో బీసీలు హైదరాబాద్, వలస వెళ్లిన బీసీ ఉంటే ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి సర్వే చేసుకోవాలని తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనంపై విచారణ

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ
తహసీల్దార్ సింధూజ, ఎంఈవో విఠల్

చిలిపిచెడ్, ఫిబ్రవరి 15 : మండలంలోని చండూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అవస్థలు, మధ్యాహ్నం భోజనం, తాగునీటికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యలపై శనివారం 'నమస్తే తెలంగాణ' పత్రికలో ప్రచురితమైన 'ఇంటి భోజనమే దిక్కు' కథనానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పందించారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారికి,మండల తహసీల్దార్, ఎంఈవోకు పూర్తి విచారణకు అదేశించారు. కలెక్టర్ అదేశాలతో మండల డిప్యూటీ తహసీల్దార్ సింధూజ, ఎంఈవో విఠల్ చండూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. అనంతరం భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకొని విద్యార్థులతో పాటు మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు సతీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

భార్య మృతి తట్టుకోలేక భర్త ఆత్మహత్య

చిలిపిచెడ్, ఫిబ్రవరి 15 : మూడు నెలల కింద అనారోగ్యంతో భార్య మృతి చెందడంతో కలత చెందిన భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్ శివారులో చాముండేశ్వరీ ఆలయం సమీపంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ గుడి మల్కాపూర్‌కు చెందిన పతంగే జగన్‌రావు (60) 12న ఇంటి నుంచి తన స్కూటీపై ఎవరికీ చెప్పకుండా వచ్చి చాముండేశ్వరీ ఆలయం ఎదుట ఉన్న పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంమేరకు మృతుడి కుమారుడు సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 15 : కొండపాక మండల కేంద్రంలోని సాయి పబ్లిక్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఒక్క రోజు తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కౌడిపల్లి,ఫిబ్రవరి15 : విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యాంటి నార్కోటిక్స్ ఉమ్మడి జిల్లా డీఎస్పీ పుష్పన్ కుమార్ సూచించారు. శనివారం మండలంలోని తునికి మహాత్మా జ్యోతిబాపూలే విద్యార్థులు, కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా డగ్స్ వాడితే 1908కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. నార్కొటిక్ ఇన్‌స్పెక్టర్ రాము, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ ఇస్మాయిల్‌ఖాన్‌పేట కంది దగ్గర హెచ్ఎండి, రేరా అప్రూవల్ ఓపెన్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచి ఇన్సెంటివ్స్ కలవు. Ph: 7095335588.
NT-329045
గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.